# ఒకని పొరుగు వానిని గుర్తించుట

## Identifying One's Neighbor

**పాఠ్యోద్దేశము** : దయ చూపవలసిన అవసరమున్న చోట ఎవ్వరును మన పొరుగు వారిగా మినహాయించబడరని చూపించుట.

**లేఖనము** : లూకా 10:25-37.

## ఉపమానము చదువుట కొరకైన చారిత్రక విశ్లేషణ

**స్థలము** : యేసు ఈ ఉపమానమును చెప్పుటకు ఉపయోగించిన భౌగోళిక సంబంధమైన యేర్పాటును బట్టి యెరూషలేము నందలి ఒక ప్రదేశము కావచ్చును. అదేవిధముగా, యేసు యెరూషలేమునకు అతి సమీపముగానున్న బేతనియ గ్రామమునందు నివశించుచున్న మరియ, మార్త మరియు లాజరును దర్శించెను. యేసు తన ప్రయాణంలో వారియొక్క గృహమును దర్శించుట సౌలభ్యమై నదిగా వుండినట్లు లూకా పేర్కొన్నట్టుగా అనిపించుచున్నది. (లూకా 10:38; యోహాను 11:1.)

**సందర్భము** : యేసు ఆ మధ్యనే డెబ్బదిమంది బోధకులను పంపించుటచే దేవుని రాజ్యసువార్త ప్రకటించు తన పనిని విస్తరింపజేసెను. వారు తిరిగి వచ్చిన దానినిబట్టి ఆయన వారితో సంతోషించు చుండెను (లూకా 10:1, 17-20). యేసు తన సువార్తపనిలో చిట్టచివరి స్థానమునకు వచ్చినట్లుగా కనిపించుచున్నది (లూకా 10:21-24). ఎందుచేతననగా దేవునివాక్యము యూదా నాయకుల నుండి విముక్తినొంది “పసి పిల్లలకు” అందుబాటు లోనికి తేబడుటనుబట్టి ఆయన సంతో షముగా నుండెను. వాస్తవానికి, సువార్తికుల యొక్క పనిలో ఒక భాగము “పాములను, తేళ్ళను త్రొక్కుట”యై యున్నది, లూకా 10:19. ఇది యేసునకు దానిని గూర్చిన అనేక వాగ్దానములు ప్రకటించు అవకాశమును కలుగజేసెను. ఈ ఉపమానము కొరకైన చారిత్రక మరియు సాహిత్య సందర్భమును అర్థము చేసుకొనుటకు లూకా 10:1-24 జాగ్రత్తగా దయచేసి చదువుము.

**సమయము** : యేసు భూమిపై తన పనిని వ్యవస్థీకరించు పనిలో ఇంకను వుండెను గనుక తన సువార్తపనిలోని మొదటి సంవత్స రము కావచ్చును.

**శ్రోతలు** : ఆయనను పరీక్షించుచున్న ఒక ధర్మశాస్త్రోపదేశకుడు ఖచ్చితమైన శ్రోతయై యున్నాడు, అయితే, తమ యొక్క మతపరమైన ప్రవర్తనను సమర్థించుకోవాలను కుంటున్న అనేకులైన ఇతరు లందరి పక్షముగా మాట్లాడువాడై యుండవచ్చును. యేసు యొక్క శిష్యులు, తమ బోధకునికి మరియు స్వనీతిపరులైన పరిసయ్యు లకు మధ్యగల వాదోపవాదనలచే నెలకొనియున్న ఉద్విఘ్నక్షణాలను ఆస్వాధించి యుండిరి. ఎప్పటి మాదిరిగానే, “వారి ముఖములు తెల్ల బోవునట్లు చేసి” యేసు వారిని విడచిపెట్టి వెళ్లునని వారికి తెలియును. అదే విధముగా, యేసు శిష్యులు మరియు “బిడ్డలు” దేవుని రాజ్య సంస్కృతిని గూర్చి నేర్చుకొని యుందురు. సమర యులు అక్కడ వుండివుండక పోవచ్చును, కాని లూకా ఇతర సువార్త గ్రంథకర్తల కంటే ఎక్కువగా, ఆయన సువార్తనందు యేసు వారిని గూర్చి చెప్పిన మాటలను చేర్చెను.

**లక్ష్యము** : యేసు ఈ ఉపమానమును, “నా పొరుగు వాడెవడు?” అను స్వనీతి పరులైన ధర్మశాస్త్రోపదేశకుల యొక్క ప్రశ్నకు సమాధానముగా చెప్పెను, యేసు సూటిగా ఆ ప్రశ్నకు సమాధానము చెప్పెను, అయితే అది ఆయన యొక్క లక్ష్యము కాదు. ధర్మశాస్త్రోపదేశకుడు వేసిన ప్రశ్నకు సమాధానము అతనికి తెలుసునని ఆయనకు తెలియును. యేసు బహిరంగముగా అతని వాస్తవ సమస్యను బహిర్గతము చేయుటచే విస్మయపరచెను. యేసు యొక్క లక్ష్యమును అర్థము చేసుకొనునట్లు, యేసు చెప్పిన కథయందు గుంటలో పడియున్న మనుష్యుని దాటిపోయిన మొదటి రెండు వ్యక్తుల యొక్క గుంపులో పరిసయ్యులు లేరని మనము గుర్తుంచు కోవలెను. ఆ ధర్మశాస్త్రోపదేశకుడు ఆ మనుష్యునికి యాజకుడు మరియు లేవీ పొరుగు వాడై యుండునని ఊహించలేదు. తరువాత ఆ మార్గము గుండా పరిసయ్యుడుకాక సమరయుడు వచ్చుచున్నప్పుడు యేసు ఆ ధర్మశాస్త్రోపదేశకునికి బంధము వేసెను. ఈ ప్రజలను పరిసయ్యులు ద్వేషింతురు గనుక ధర్మశాస్త్రోపదేశకుని యొక్క ప్రశ్న ఇక ఎంతమాత్రమును సమస్య కాదు. అయితే ఇప్పుడు సమస్య దురభిమానము/పక్షపాతము. పరిసయ్యులు తమ నీతిని (నీ పొరుగు వానిని ప్రేమించుటచే ధర్మశాస్త్రమును నెరవేర్చుట) ధర్మము చేయుటచే స్థాపించ బూనుకొనిరి. పక్షపాతము యొక్క లోతైన సమస్యను యేసు వెల్లడి చేసెను. ధర్మశాస్త్రోపదేశకుడు “మోమా టము గలవాడై యున్నాడు” యాకోబు 2:1; 1 పేతురు 1:17 చూడుము. ప్రపంచశాంతిని నిరంతరము దోచుకొను చున్న సార్వత్రిక సమస్యను అతడు కలిగి యున్నాడు.

**యేసు వేసినబంధము** (hook) : ధర్మశాస్త్రోపదేశకుని యొక్క ఉద్దేశము యేసును బహిరంగముగా తిరస్కరించుటైయున్నది. అయితే, కొట్టబడి దోచు కొబడిన వానికి సమరయ్యుడే పొరుగువాడని బహిరంగముగా పరిసయ్యుడు ఒప్పుకొనునట్లు యేసు పరిసయ్యుని చేసెను. ధర్మ శాస్త్రోపదేశకుని యొక్క సహచరులందరి యొక్క తదుపరి సమా వేశము నందు యేమి సంభవించెనో మీరు ఊహించగలరు.

## ఉపోద్ఘాతము

"నా పొరుగువాడెవడు" అను సమస్య నుండి సార్వత్రిక సహోదరత్వమును పాడుచేయునట్లు చేయుచున్న లోతైన సమస్యకు విషయమును యేసు మార్చి నప్పటికిని, మనము మొదటి సమస్యయైన "నా పొరుగువాడెవడు" అను సమస్యను ఈ పాఠమునందు చర్చింతుము. మంచి సమరయుడు వృత్తాంతమునందు వాడబడిన "పొరుగువాడు" అను పదము "హెప్లీషియన్" అను గ్రీకుపదము నుండి అను వధించబడెను. దాని అర్థము, "దగ్గరనున్న లేదా సమీపముగా నున్న." ఇది రెండు విధములుగా అర్థము చేసుకోబడును. మనము సాంకేతిక దృక్పథములో ఆలోచిస్తూ వుండినట్లయితే, అది ప్రజలయొక్క భౌతిక సామీప్యతను వివరించుచున్నది. మరియొక అర్థము భౌతిక మనుష్యులకు వేరైన సంబంధములు మరియు దయతో కూడిన సంబంధములు. యేసు ధర్మశాస్త్రమును ఎట్లు గైకొనవలెనో వివరించుటకు తరువాతి దానిని ఉపయోగించెను.

## పాఠము

యేసును ఒక ధర్మశాస్త్రోపదేశకుడు ప్రశ్నించెను. ఇది మోషే ధర్మశాస్త్రము నుండి "పొరుగు వాడు" అనుపదము యొక్క చర్చకు దారితీసెను. ప్రశ్న యేమిటనగా "నా పొరుగువాడెవడు?" పైన పేర్కొన్న ఉపమానమును యేసు తెలియజేయుట కొరకైన సందర్భము ప్రశ్నకు సమాధానము చెప్పుటకు చెప్పబడలేదు, కాని ఆయన సమాధానమును ఇచ్చెను. లేవీకాండము 19:18 నుండి పేర్కొన్న పొరుగువాడు అనుపదము ఎట్లా ఉపయోగించబడెనో యేసు చూపించెను.

నిన్ను వలె నీ పొరుగువానిని ప్రేమించుమని ధర్మశాస్త్రము చెప్పెను. "పొరుగు వాడు" అనుపదము భౌతికముగా దగ్గరగానుండి లేదా ప్రక్క ఇంటిలోవుండు వారికంటే మించిన వారికి ఎట్లు చెందియుండునో యేసు అర్థము చేసుకొనవలెనని కోరుచుండెను. దానియొక్క అర్థము ఒకదానితో మరొకటి పెనవేసుకొన్న జీవితములు అని అర్థము. అనగా దాని అర్థము ఇతరుల మీద ఆధారపడి మన జీవితాలను మనము జీవించుట అని అర్థము. సాధారణముగా, ప్రజల యొక్క అవసరతలు క్రైస్తవులు యెరిగిన వారైయుండవలెను, కొండమీద ప్రసంగము నందు యేసు చెప్పినట్లుగా, నీతికొరకు ఆకలిదప్పులు గల వారిగా, దుఃఖపడువారిగా, దయగలవారిగా, దీనులుగా మనము వుండవలెను. మంచి సమరయుడు ఉపమానము ఈ విషమును వివరించును. ధర్మశాస్త్రము నందు దేవుడు ఉపయోగించిన రీతిలో ఇది "పొరుగువాడు" అను పదమునకు గల అర్థమును తెలియజేయును. యేసు "ఈ రెండు ఆజ్ఞలు ధర్మశాస్త్ర మంతటికిని ప్రవక్తలకును ఆధారమైయున్నవి" అని చెప్పెను గనుక ప్రతిఒక్కరు ఈ ఆజ్ఞను స్పష్టముగా అర్థము చేసుకొనుట అతి ప్రాముఖ్యమైయున్నది. (మత్తయి 22:40).

*అందుకు యేసు ఇట్లనెను - ఒక మనుష్యుడు యెరూషలేము నుండి యెరికో పట్టణమునకు దిగి వెళ్ళుచు దొంగల చేతిలో చిక్కెను, వారు అతని బట్టలు దోచుకొని, అతని కొట్టి, కొరప్రాణముతో విడచిపోయిరి. లూకా 10:30*

యాజకుడు మరియు లేవి దాటి వెళ్ళిపోయిరి. సాంకేతిక దృక్పథంలో నుండి చూచిన గాయపడినవానికి వారు పొరుగువారై యుండిరి. వారు అదే స్థలమందు అదే త్రోవపై అదే సమయమునందు వుండిరి. అయితే, అది వారిని యేసు అర్థము చేసుకొనవలెనని కోరిన పద్ధతిలో పొరుగువారినిగా చేయలేదు. "పొరుగువాడు" అను పదమునకు అసలైన అర్థమును సమరయ్యుడు తెలిపెను.

*అయితే ఒక సమరయుడు ప్రయాణమై పోవుచు, అతడు పడియున్న చోటికి వచ్చి, అతనిని చూచి, అతనిమీద జాలిపడి, దగ్గరకుపోయి, నూనెయు ద్రాక్షారసమును పోసి అతని గాయములను కట్టి, తన వాహనము మీద ఎక్కించి యొక పూటకూళ్ళవాని యింటికి తీసుకొనిపోయి అతని పరామర్శించెను. లూకా 10:33,34.*

సమరయుడు తన జీవితమును తన చుట్టువున్న ప్రజలకు తెలిసిన స్థితిలో జీవించెను. ఆనందించుచున్న ఒక వ్యక్తిని అతడు కలసికొని యుండినట్లయిన, అతనితో లేదా ఆమెతో కలసి ఆనందించి యుండెడివాడు. ఈ సందర్భములో అతడు ఎదుర్కొన్న సంఘటన యేమైయున్నదనగా, అతడు గాయపడిన వ్యక్తికి "దగ్గరగా నుండెను లేదా సమీపముగా నుండెను." అతడు దయార్థ హృదయము కలవాడైయున్నాడు. "దయ" అనుపదమునకు అర్థము ఇతరులయొక్క ఇబ్బందులలో జాలిగల మనస్సాక్షిని కలిగి యుండుట మరియు ఆ బాధను తగ్గించవలెనను ఆశ కలిగియుండుటై యున్నది. అతడు లేదా ఆమె లోకము యొక్క వాస్తవ దృక్పథములో పొరుగువాడై యుండుటకు ముందుగానే ఇటువంటి వైఖరి ఒక వ్యక్తి యొక్క అంతరంగమునందు కలిగి వుండవలెను. క్రైస్తవులందరు, దయ అవసరమయిన ప్రజలకు దగ్గరగా వచ్చునప్పుడు వారికి పొరుగువారిగా నుందురు. మొట్టమొదటిగా ఇతరుల యొక్క ఉనికిని మనము యెరిగిన వారమై యుండవలెను మరియు వారికి ఎట్లు సహాయము చేయగలమో అది వారికి చేయుదుము. మనము దయార్థ హృదయులైయుండవలెను. మనము పొరుగువారిగా నుండవలెను. ఈ విధముగా మనము ధర్మశాస్త్రమును నెరవేర్చుదుము (రోమా 8:3,4).

నా పొరుగువాడెవరు? వాస్తవానికి ప్రశ్న ఇదికాదు. ప్రశ్న యేమైయున్నదనగా, ఇతరుల కొరకై నేను దయ కలిగియున్నానా? మనము సహాయము చేయగల సామర్థ్యము గలవారమై యున్నామని ఊహించుదము, బాధలలో ఉన్న ప్రజలను చూచి దయచూపకుండ మనము దాటి వెళ్లిపోతే "బాధాతప్త హృదయుల"మగుదుము (1 యోహాను 3:17,18). యేసు పొరుగువానిని గూర్చి చెప్పిన నిర్వచనమును బట్టి మనము పొరుగువానిగా నుండు సమర్థులము కాకపోదుము. కేవలము ప్రక్క యింటిలో నివసించుట లేక ప్రజలను ప్రేమించకుండ సహాయము చేయుట మనలను పొరుగు వారిగా చెయ్యదు (1 కొరింథి. 13:1,2). మనము దయార్థ క్రియలు, చేయుచున్నాము గనుక మనము పొరుగువారమైయున్నామని అపోహపడుట సాధ్యమైయున్నది. ఇక్కడ ప్రశ్నయేమిటనగా, నా దయార్థక్రియల యొక్క ఉద్దేశములు యేమైయున్నవి? మనకు యదార్థమైన పొరుగువానిగా నుండు లక్షణములు కలిగియున్నామో లేదో మనలను మనము పరీక్షించుకొనుటకు యేసు ఒక మార్గమును తెలియజేసెను.

> *మరియు ఆయన తన్ను పిలిచిన వానితో ఇట్లనెను - నీవు పగటి విందైనను రాత్రి విందైనను చేయునప్పుడు నీ స్నేహితులనైనను, నీ సహోదరులనైనను, నీ బంధువులనై నను, ధనవంతులగు నీ పొరుగువారినైనను పిలువవద్దు వారు ఒకవేళ నిన్ను మరల పిలుతురు గనుక నీకు ప్రత్యుపకారము కలుగును. అయితే నీవు విందు చేయునప్పుడు బీదలను, అంగహీనులను కుంటివాండ్రను, గ్రుడ్డివాండ్రను పిలువుము. నీకు ప్రత్యుప కారము చేయుటకు వారికేమియు లేదు, గనుక నీవు ధన్యుడవగుదువు నీతిమంతుల పునరుత్థానమందు నీవు ప్రత్యుపకారము పొందుదువని చెప్పెను.*
>
> *లూకా 14:12-14.*

పైన పేర్కొన్న ఉపమానము మన పాఠ్యాంశమునందలి సందర్భమునకు భిన్నమైన సందర్భమునందు పేర్కొనబడినప్పటికినీ, అది సాధించవలసిన లక్ష్యములను చేరుకొను ప్రాముఖ్యతను తెలుపుటకు ఉపయోగపడుచున్నది. సందర్భము కొరకై మొదటి భాగమునందలి నాల్గవ పాఠము చూడుము. కొన్నిసార్లు మనము మన వలె మన పొరుగువానిని ప్రేమించుటలో వున్న విలువను గూర్చి ఆశ్చర్యపడుదుము. నీతిమంతుల పునరుత్థానము నందు నిజమైన పొరుగువానికి బహుమాన మియ్యబడు తుందని యేసు మనకు వాగ్దానము చేసెను. మనము సహాయము చేయు ప్రజల నుండి మనము కనీసము "కృతజ్ఞతలు" పొందకపోయినప్పటికీ పొరుగువానిగా నుండుటలో ఏదో ఒకటి దాగియున్నది. అయినప్పటికి, అవసరతలోవున్న ప్రజలకు మనము కావలసినవారమైయున్నప్పుడు క్రైస్తవులు ప్రస్తుతము తమ జీవితములలో ఆత్మీయ అభివృద్ధిని మరియు సంతోషమును ఆస్వాదించుచున్నారు. మనము ప్రేమిస్తూ ఉండగా, మనము ప్రేమించు వారినుండి ఏమి ఆశించకుండా ప్రేమించి నట్లయితే, ప్రేమ మనలో అభివృద్ధి చెందుతుంది.

అయితే ఇప్పుడు ప్రశ్న యేమైయున్నదనగా, నేను నీతికొరకు ఆకలిదప్పులు కలిగియుండునట్లు నా మనస్సును హృదయమును ఎట్లు వృద్ధిపరచుకొనగలను? సమాధానమేమైయున్నదనగా, మంచి పొరుగువానిగా నుండునట్లు మనము సాధన చేయవలెను. తీర్పుదినమునందు తీర్పు తీర్చబడు అంశము క్రియలై యున్నవి, అయితే క్రైస్తవులు మంచిక్రియలు చేయు హృదయమును వృద్ధి పరచుకొనుటను గూర్చి మరియు అదే సమయములో సంతోషముగా నుండుటను గూర్చి ఆలోచించవలెను. ఫలితముగా, సంఘము కొరకైన యేసు ఆజ్ఞలు యేకకాలంలో మనకు మరియు ఇతరులకు సహాయము చేయును. పొరుగు వానిగా నుండుట శీలమును వృద్ధిపరచుకొనుటై యున్నది మరియు అవసరతలో వున్నవారికి సహాయము చేయును. రెండవభాగము, నాల్గవపాఠము చూడుము.

మోషే ధర్మశాస్త్రమును మనము నెరవేర్చకపోయినట్లయితే దేవుని రాజ్యములో ప్రవేశించుదమని ఆశించలేము. మత్తయి 5:17-21; రోమా 8:3,4, 13:8-10 చూడుము. అన్నిటికంటే పైగా దేవుని ప్రేమించువారిచే మరియు మనవలె మన పొరుగువానిని ప్రేమించువారిచే ధర్మశాస్త్రమంతయు నెరవేర్చబడుచున్నది. చివరగా, నన్ను నేను అడుగుకొనవలసిన ప్రశ్న యేమిటనగా - "నేను ఎవరికి పొరుగువాడను?".

## చర్చకొరకైన ప్రశ్నలు

1. "పొరుగువాడు" అనుపదము రెండువిధములుగా ఎట్లు అర్థము చేసుకొన బడుతుందో వివరింపుము?
2. మన పాఠ్యభాగమునందు యేసును ధర్మశాస్త్రోపదేశకుడు అడిగిన ప్రశ్న వెనుకవున్న ఉద్దేశము యేమైయున్నది?
3. మంచి సమరయుడును గూర్చి ఉపమానము చెప్పుట కొరకైన కారణము యేమై యున్నది?
4. ఏవిధముగా మంచి సమరయుడు పొరుగువాడై యుండెను?
5. సమరయ్యుడు ప్రతి ఒక్కరికి పొరుగువానిగా నుండునట్లు అర్హునిగా చేసిన అతనిలో వున్న లక్షణము (వైఖరి) యేమిటి?
6. నా పొరుగువానిగా ఎవనిని నేను చెప్పవచ్చును?
7. పొరుగువానిగా నుండుటలో ఒకడు కలిగివున్న భావోద్రేక లక్షణముల యొక్క ఖచ్చితమైన సంకేతము యేమైయున్నది?
8. ఎటువంటి రకమైన వ్యక్తి పొరుగువానిగా నుండలేడు?

9. లూకా 14:12-14 నందువున్న ఉపమానపాఠము మనము ఒకనికి పొరుగువారమో, కాదో నిర్ణయించుకొనుటకు ఎట్లు మనకు సహాయము చేయును?
10. యేసు, పొరుగువాడు అను పదమును నిర్వచించిన రీతిలో, పొరుగు వానిగా నుండుట క్రైస్తవులకు ఎందుకు ప్రాముఖ్యమైయున్నది?